# "అహం" ★

రచన:
శ్రీ పి. మాణిక్యం.

'ఒరే బషీర్ నీకెన్ని సార్లు చెప్పాలిరా! నా రూమ్‌కు అమ్మాయిలను తీసుకు రావద్దని! అలాంటి వాడివి పెళ్ళెందుకు చేసుకోవు? నీ పద్ధతులు ఏం బాగా లేవు'.

సీరియస్‌గా చెప్తున్న వాసు మాటలకు నవ్వేస్తూ—

'ఏమిటి భాయ్, పెళ్ళి పెళ్ళి అంటూ చెప్పవదూ, అప్పుడు ఇలా ఖుషీగా వుండ గలమా? పెళ్ళాం, పిల్లలు అంతా రొంపటం. జీవిత మంతా ఇప్పుడే అనుభవించాలి. ఏమం టావ్? అంటున్న—

బషీర్ మాటలకు బదులివ్వ కుండానే వీధి లోకి నడిచాడు వాసు.

♦ ♦ ♦

'కమాన్ డార్లింగ్, నీపేరేమంటన్నావ్?'

'పే...రా...? ఎందుకులెండి' అంది.

'ఫర్వాలేదులే చెప్పు'

'క...రు...ణ...'

'చూడు కరుణ! మావాడుత్త బుద్ధావతా రంలే అయినా మంచి మనసు'

'మనిషిని చూడగానే తెలుస్తుంది లెండి'

'అంటే...? నేను మంచి వాడిని కాదనా! మంచీ, చెడు అంతా డబ్బులోనే ఉంది. నువ్వు ఆపదలో ఉన్నావనే నీకి డబ్బిస్తున్నాను. పూరి కీనే ఇచ్చి నువ్వు నాకు మరో జన్మవరకు ఋణ పడి ఉండడం ఇష్టంలేక నాకోర్కె తీర్చ మన్నాను. ఇష్టం లేకపోతే చెప్పేయ్. బలవంతం లేదు' కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి మౌనంగా తల వంచుకుందామె.

'కంగ్రాచ్యులేషన్స్ బ్రదర్'

శుభలేఖ అందుకుంటూ చెప్పాడు వాసు.

బదులుగా 'థేంక్స్' చెప్పి నవ్వాడు బషీర్.

'ఏం బ్రదర్ మీ ఆవిడెలా ఉంటుంది? ఏ అప్సరసో అయి ఉంటుందిలే లేకుంటే సామాన్యు రాలు నీకు నచ్చదు.

'లేదు భాయ్, మాలో పెళ్ళికి ముందు అమ్మాయిని చూపించరు. పెళ్ళిలో చూసేందుకు వీలుండదు. అంతా పెళ్ళయ్యాకనే'.

'అవన్నీ పూర్వం. ఇప్పుడవేవీ లేవుగా!'

'దగ్గర సంబంధం అయితే అమ్మాయి తెలిసి ఉంటుంది. కాని, తెలియని వాళ్లలో సంబంధం అంతా పెద్దవాళ్ల ఇష్టం'

'ఐసీ' అన్నాడు వాసు.

'వెళ్ళొస్తాను భాయ్, తప్పక రావాలి'

'నీ పెళ్ళికి రాకుండా వుంటానా!'

§ § §

రకరకాలపూలతో, మత్తెక్కించే పరిమళాలు వెదజల్లే సువాసనలను ఆఘ్రాణిస్తూ ఆలస్యాన్ని భరించలేనట్లు నిముష నిముషానికి వాచీ చూస్తున్నాడు బషీర్ అంతలో—

మెత్తని అడుగుల సవ్వడి, అతని చెవులకు ఇంపుగా సోకింది. హృదయం ఆనందంగా స్పందించింది.

ఆమె వయ్యారంగా నడచుకుంటూ వచ్చి. అతనికి కొద్ది దూరంలో నిల్చుండి పోయ్యింది అజంతా శిల్పసుందరిలా. ఎర్రని బట్టల్లో చెమ్కీ అద్దిన ముసుగులో చంద్రునిలా అందంగా మెరిసి పోతుందామె.

అతనికి ఎందరితోనో అనుభవం ఉన్నా, ఈ అనుభవం అతనికి క్రొత్తగా, వింతగా, పులకింతగా ఉంది

ఆమెను దగ్గరగా వెళ్ళి ఒక్క నిముషం హృదయానికి హత్తుకున్నాడు. ఆమె సిగ్గుతో మొగ్గలా ముడుచుకు పోతూ అతని హృదయంలో ముఖం దాచుకుంది.

ఆమె ముఖాన్ని దోసిట్లోకి తీసుకొని కళ్ళలోకి చూడబోయిన బషీర్-

నెత్తి మీద పిడుగు పడినట్లు అదిరి పడుతూ- 'మైగాడ్' అన్నాడు.

'ఏమైంది?' కంగారుగా అడిగిందామె.

'నువ్వు...నువ్వు...?'

'నేను మీ భార్యను నా పేరు రషీదా బేగమ్. అంది. 'అబద్ధం...నువ్వు...కరుణవు. డబ్బు కోసం నాతో ఒక రాత్రి గడిపిన వంగనాచి, పతితవు' ఆవేశంగా అన్నాడు.

'ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నన్ను పతిత అనే ముందు మీరేమాత్రం పవిత్రులో కొంచెం చెప్పండి'

'నేను మగాడ్ని. పది పువ్వుల మీద వాలి వస్తాడు మగాడు అనే సామెతకూడా విన్నట్లు లేవు'

'అవును ఆ సామెతలే మగాడ్ని రెచ్చగొడుతున్నాయి. తప్పులను ప్రోత్సహిస్తున్నట్లు వాడికేం మగాడు' అంటూ రెచ్చిస్తుంటే, మగాడ్ని అన్న 'అహం'తో విర్రవీగుతున్నాడు మగాడు. మగాడి ఆటలకు అంతం లేకుండా పోతుంది.

మగాడ్ని, ఆడదాన్ని తమ తల్లిదండ్రులు ఒకేలా కని పెంచుతున్నారు కాని మగాడికి ఒక ధర్మం, ఆడదానికి ఒక ధర్మం. స్త్రీ పురుషుడు కావాలని చేసినా శిక్ష మాత్రం స్త్రీకే తప్పువిధించడం న్యాయమా? ఈ ఘోరాన్ని అడిగేవారు ఆపేవారు లేరా? కుటుంబం సంఘం, కోర్టు అంతా మగాడితప్పును సమర్థిస్తూ ఉంటే, ఆడదానికి న్యాయం ఎక్కడుంటుంది? ఎలా ఉంటుంది?

మనవిషయమే తీసుకుందాం.

ఆ రోజు కావాలని తప్పు చేసారు మీరు.

నా తండ్రి చావు బతుకుల్లో ఉంటే నాకు జన్మనిచ్చిన తండ్రిని కాపాడు కునేందుకు తప్పని సరిగా మీకు లొంగడం నాది తప్పని, నిలువేస్తున్నారు.

అయితే అన్ని తప్పులు చేసిన మీరు పెళ్ళికి అర్హులా?

పది మంది పువ్వుల మీద వాలివస్తానన్నారు. ఆ పదిమంది, మరో పదిమంది పురుషులకు భార్యలు కావలసిన వారని మీకెందుకు అనిపించదు?

భార్య మాత్రం పవిత్రంగా ఉండాలని, ప్రతి మగాడు ఆశిస్తాడు.

ఆవిధంగా ఆడది ఆశించ కూడదా? తన భర్త పవిత్రంగా ఉండాలని అతని హృద

TRADE MARK
Panju TEX
మన్నికకు, ఆహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

యంలో తనకు మాత్రమే చోటు ఉండాలని, తననే ప్రేమించాలని, ఆలోచించడం తప్పా?

ఇందులో ఎవరిది ఎంతవరకు తప్పు అని మీ ఆవేశాన్ని ఒక్క క్షణం అవతలకు నెట్టి ఆలోచించండి.

ఉపన్యాసధోరణిలో చెప్పి వగరుస్తూ కూర్చుంది రషీద.

'నాన్‌సెన్స్!' నాకు నీతులు చెప్తున్నావా!

'నీతులు కాదండి నిజాలు. మీలో మానవత్వం ఏ మాత్రం మిగిలిఉన్నా, ఒక్కసారి ఆలోచించి న్యాయానికి అన్యాయం జరక్కుండా చూడండి'

ఆలాగే మంచానికి చేరబడి కూర్చుంది రషీద.

తనకు తెలియకుండానే ఆమె కళ్ళు వర్షిస్తున్నాయి. అలా ఎంతసేపు కూర్చుందీ ఆమెకే తెలియదు. మృదువుగా ఎవరో తన చెంపలపై కన్నీరు తుడిచేసరికి ఉలిక్కిపడి చూసి, సంభ్రమాశ్చర్యాలలో-

'మీ...రా! అంది.

అతని ముఖంలో పశ్చాత్తాపభావాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

'నన్ను.... క్షమించు రషీద' అంటూ ఆమెను హృదయానికి హత్తుకుంటున్న అతని మాటలకు నమ్మలేనట్లు చూస్తూ-

'మిమ్మల్ని చాలా అన్నాను, నన్ను క్షమించండి' అంది. రషీదా అతని ఎదపై గువ్వలా ఒదిగిపోతూ.



"మధురస్వప్నం"

చిత్రంలో

రోహిణి, కృష్ణంరాజు,